www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 9 మార్చి 2024

పర్స శత జయంతి సందర్భంగా

నేడు ఏలూరులో రాష్ట్రస్థాయి సెమినార్

ఏలూరు: సిఐటియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు, కీర్తిశేషులు పర్స సత్యనారాయణ శతజయంతి సందర్భంగా ఈ నెల 9న ఏలూరులో రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.లింగరాజు, డిఎన్‌విడి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం పది గంటలకు ఏలూరు కోటదిబ్బలోని సీతారామభర్త్రియా కళ్యాణ మండపంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మంతెన సీతారాం సెమినార్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. లౌకికరాజ్యం-మతోన్మాద ప్రమాదం అనే అంశంపై పిడిఎఫ్ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు, రాష్ట్ర కార్మికోద్యమం-సిఐటియు పాత్ర అనే అంశంపై సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు-కార్మికవర్గ కర్తవ్యం అనే అంశంపై సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడతారని తెలిపారు.

ఎన్నికల గ్యాస్..!

- వంటగ్యాస్ ధర రూ.వంద తగ్గిస్తూ ప్రకటన
- రూ.410 ఉన్న సిలిండర్ ధర రూ.1130కు పెంచిన మోదీ సర్కార్
- ఐదు రాష్ట్రాల ఎన్నికల సమయంలో రూ.200 తగ్గింపు
- సాధారణ ఎన్నికల ముందు మరోసారి రూ.వంద తగ్గింపు
- ఇప్పటికీ 14.2 కిలోల సిలిండర్ ధర రూ.800పైనే
- మిగిలిన భారం సంగతిమేటంటున్న మహిళలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

వంటగ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు ఎన్నికల స్టంట్‌గా మారిపోయింది. ఎన్నికల సమయంలో సిలిండర్ ధర తగ్గించినట్లు ప్రకటించి సామాన్య ప్రజానీకాన్ని ఏమార్చేందుకు మోడీ సర్కార్ కొత్త జిమ్మిక్కులకు దిగింది. 2014 ఎన్నికల అనంతరం మోడీ సర్కార్ అధికారం చేపట్టే నాటికి వంటగ్యాస్ సిలిండర్ ధర ఎంత ఉంది. తర్వాత ఏస్థాయికి పెంచారు. తర్వాత ఎంత తగ్గించారో తెలుసుకుంటే మోడీ సర్కార్ జనాన్ని ఏవిధంగా మోసగిస్తుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. 2014లో మోడీ అధికారంలోకి వచ్చేసరికి 14.2 కిలోల వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.410గా ఉంది. వంటగ్యాస్ ధరను భారీగా పెంచుతూ మోడీ సర్కార్ రూ.1130కు తీసుకెళ్లింది. అంతేకాకుండా ప్రభుత్వం ఇచ్చే గ్యాస్ సబ్సిడీని సైతం నిలిపివేసింది. కొంతమందికి సబ్సిడీ సొమ్ము రూ.15 నుంచి రూ.20లోపే జమవుతుండటం గమనార్హం. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఎనిమిది లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వంటగ్యాస్ ధర భారీగా పెరగడంతో సామాన్య ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రతినెలా ఆదాయంలో రూ.వెయ్యికిపైగా గ్యాస్ సిలిండర్‌కు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ఇక పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరగడంతో సామాన్య ప్రజానీకం బతుకు కష్టతరంగా మారింది. జనాల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో మోడీ సర్కార్ ఎన్నికల ముందు సర్దుబాటుకు దిగింది. 2023లో జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల సందర్భంగా ఆగస్టు 29న గ్యాస్ సిలిండర్ ధరను రూ.200 తగ్గించినట్లు ప్రకటించింది. దీంతో సిలిండర్ ధర రూ.910కి తగ్గింది. పెంచిందెంత.. తగ్గించిందెంత అనే విమర్శలు సైతం వెల్లువెత్తాయి. సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ మరో నాలుగైదు రోజుల్లో రానుండటంతో సిలిండర్ ధరను మరో రూ.వంద తగ్గిస్తున్నట్లు మోడీ సర్కార్ ప్రకటించింది. దీన్ని మహిళా దినోత్సవ కానుకగా మోడీ ప్రకటించడం మరింత విడ్డూరంగా ఉంది. సిలిండర్ ధర రూ.1100కుపైగా పెంచినప్పుడు గుర్తుకు రాని మహిళలు, తగ్గించినప్పుడు గుర్తుకు రావడం ఏమిటో తెలియడం లేదు. ఇప్పటికీ గ్యాస్ సిలిండర్ రూ.810 వరకూ పలుకుతోంది. అంటే భారీగా పెంచి కొద్దిగా తగ్గించి జనాన్ని ఉద్ధరించినట్లు మోడీసర్కార్ చేస్తున్న ప్రచారం చూసి అంతా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు అమాయకులని, తాము ఏం చెబితే అది నమ్ముతారనే భావనలో మోడీ పరివారం ఉన్నట్లు కన్పిస్తోంది. గ్యాస్ ధరతోపాటు పెట్రోల్, డీజిల్, పప్పుల ధరల పెరుగుదల సామాన్య ప్రజానీకాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని మోడీ సర్కార్ మరిచిపోయినట్లు భావిస్తోంది. వంటగ్యాస్ ధర తగ్గుదల అంతా ఎన్నికల గ్యాస్ అంటూ జనాల్లో తీవ్రమైన చర్చ నడుస్తోంది. ఎన్నికలు పూర్తయిన తర్వాత మళ్లీ వంటగ్యాస్ ధరను పెంచే అవకాశం ఉందని జనం భావిస్తున్నారు.

చంద్రబాబు బుజ్జగింపులు..!

- జిల్లాలో జనసేనకు కేటాయించిన స్థానాలపై స్పష్టత
- టిక్కెట్ ఆశించిన టిడిపి అభ్యర్థులతో చంద్రబాబు సమావేశం
- పొత్తులో భాగంగా ప్రకటించిన అభ్యర్థికి సహకరించాలని దిశానిర్దేశం
- అధికారంలోకొచ్చాక న్యాయం చేస్తామని హామీ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

జనసేనకు కేటాయించిన స్థానాల్లో టిడిపి టిక్కెట్ ఆశించిన అభ్యర్థులను చంద్రబాబు బుజ్జగించే ప్రక్రియ చేపట్టారు. పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించిన స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థుల గెలుపునకు టిడిపి నాయకత్వం పని చేయాలని శుక్రవారం దిశానిర్దేశం చేశారు. దీంతో పొత్తులో భాగంగా జిల్లాలో జనసేనకు కేటాయించిన స్థానాలపై కొంత స్పష్టత వచ్చింది. జనసేనకు ఉంగుటూరు, నరసాపురం, తాడేపల్లిగూడెం, పోలవరం, భీమవరం స్థానాలను కేటాయించినట్లు ప్రచారం సాగుతోంది. ఉంగుటూరు టిక్కెట్ జనసేనకు కేటాయించినట్లు తెలియడంతో టిడిపి టిక్కెట్ ఆశించిన మాజీ ఎంఎల్‌ఎ గన్ని వీరాంజనేయులు గురువారం తీవ్రస్థాయిలో మండిపడిన సంగతి తెలిసిందే. నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పెద్దఎత్తున హడావుడి చేశారు. మిగిలిన నియోజకవర్గాల్లోనూ అసంతృప్తి జ్వాలలు రేగుతుండటంతో టిడిపి అధినేత చంద్రబాబు నేరుగా రంగంలోకి దిగారు. సీటు దక్కని అసంతృప్త నేతలను బుజ్జగించే పని చేపట్టారు. అందులో భాగంగా ఉంగుటూరు టిక్కెట్ ఆశించిన గన్ని వీరాంజనేయులు, నరసాపురం టిక్కెట్ ఆశిస్తున్న పొత్తూరి రామరాజు, పోలవరం టిక్కెట్ రేసులో ఉన్న బొరగం శ్రీనివాస్, తాడేపల్లిగూడెం టిక్కెట్ ఆశిస్తున్న వలవల బాబ్జీతో చంద్రబాబు నేరుగా మాట్లాడారు. పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించిన స్థానాల్లో మీరంతా సహకరించాలని కోరారు. పార్టీ అధికారంలోకొచ్చాక అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో జిల్లాలో ఏయే స్థానాలు జనసేనకు కేటాయించారో అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ చంద్రబాబు సమావేశంతో స్పష్టత వచ్చింది. భీమవరం స్థానంలోనూ జనసేన పోటీ చేయనున్నట్లు ఇప్పటికే స్పష్టత వచ్చింది. మాజీ ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు జనసేనలో చేరి భీమవరం నుంచి పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం జరిగిన జనసేన సభకు ఆయన హాజరు కావడం అందుకు మరింత ఊతమిచ్చింది. పొత్తులో భాగంగా టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ముందుముందు ఏవిధంగా సహకరించుకుంటారో వేచిచూడాలి.



ఇప్పుడే వచ్చేస్తామన్నారు.. మృత్యువాత పడ్డారు

- రెండు మోటారు సైకిళ్లు ఢీకొని ముగ్గురు దుర్మరణం
- మరొకరికి తీవ్ర గాయాలు
- శివరాత్రి వేళ శోకసంద్రమైన ఆచంట, పండితవల్లూరు

మృతులు అభిరామ్, ఆనంద్, దుర్గారావు (ఫైల్ ఫొటోలు)

ప్రజాశక్తి - ఆచంట

'ఇప్పుడే వచ్చేస్తామంటూ బయటికెళ్లి రాత్రి 11 దాటినా ఇంకా రాలేదేమిటీ.. శివరాత్రి ఉత్సవాలు చూసొస్తామని వెళ్లినోళ్లు అర్ధరాత్రి అవుతున్నా రాకుండా ఎక్కడున్నారో' అని ఎదురుచూస్తున్న ఆయా కుటుంబాలకు ఆచంట-మార్టేరు రోడ్డులో కొడాలపర్రు వంతెనపై గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం తీరని శోకం మిగిల్చింది. మూడు కుటుంబాలకు జీవనాధారాన్ని చిదిమేసింది.

ఆచంట - మార్టేరు ఆర్‌అండ్‌బి రహదారిపై కొడాలపర్రు వంతెన వద్ద గురువారం అర్ధరాత్రి రెండు మోటారు సైకిళ్లు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ముగ్గురు యువకులు మృతి చెందగా మరో యువకుడు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడు. ఆచంట ఎస్‌ఐ రాజకుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆచంట పంచాయతీ పరిధిలోని గొల్లపల్లివారి చెరువుకు చెందిన రొక్కాల అభిరామ్ (22), పెదపేటకు చెందిన చదలవాడ ఆనంద్ (22) ఇరువురు స్నేహితులు. వీరు గురువారం రాత్రి పనిపై తూర్పుపాలెం వెళ్లి ఆచంట బయల్దేరారు. పోడూరు మండలం పండితవల్లూరు పంచాయతీ పరిధిలోని అశోక్‌నగర్‌కు చెందిన చుక్క దుర్గారావు (29), లక్ష్మీ చెరువు గట్టుకు చెందిన పితాని సాయి ఇరువురు స్నేహితులు. ఆచంటలో శివరాత్రి ఉత్సవాలు చూసేందుకు వెళ్లి పండితవల్లూరు తిరుగు పయనమయ్యారు. గురువారం రాత్రి సుమారు 11.45 గంటల ప్రాంతంలో కొడాలపర్రు వంతెనపైకి వచ్చేసరికి వీరు ప్రయాణిస్తున్న మోటారు సైకిళ్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో దుర్గారావు, ఆనంద్ అక్కడికక్కడే మృతి చెందగా అభిరామ్‌ను 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. తీవ్ర గాయాల పాలైన పితాని సాయి పాలకొల్లులోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

శోకసంద్రమైన ఆచంట, పండివల్లూరు

రొక్కాల అభిరామ్, చదలవాడ ఆనంద్ ప్రయివేటు ఎలక్ట్రీషియన్లుగా పని చేస్తుంటారు. వీరి తల్లులు ఉపాధి నిమిత్తం ఇటీవలే గల్ఫ్ దేశాలకు వెళ్లారు. వీరిద్దరు అవివాహితులు. ఈ కుటుంబాలకు వీరే జీవనాధారం. పండితవల్లూరుకు చెందిన చొక్కా దుర్గారావుకు నాలుగేళ్ల క్రితం వివాహమైంది. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. దీంతో ఆ మూడు కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నాయి. శివరాత్రి ఉత్సవాల సమయంలో జరిగిన ప్రమాదంతో ఆచంటలోనూ, పండితవల్లూరులోనూ విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాలకు పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఒపిఎస్ అమలు కోరుతూ పితానికి వినతి

ప్రజాశక్తి - పెనుగొండ, పోడూరు

ఒపిఎస్ అమలుపై స్పష్టమైన హామీ ఇవ్వడంతోపాటు మేనిఫెస్టోలో పెట్టాలని కోరుతూ యుటిఎఫ్ నేతలు మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. కొమ్ముచిక్కాలలో మాజీ మంత్రిని కలిసి వినతిపత్రం అందించినట్లు యుటిఎఫ్ నేతలు తెలిపారు. దీనిపై స్పందించిన పితాని మాట్లాడుతూ ఒపిఎస్ జాతీయ సమస్య అని, తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలపై మాత్రం నిర్విరామ కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం, జిల్లా కార్యదర్శి ఎం.శీనుబాబు, రాష్ట్ర కౌన్సిలర్ ఎంవి.రాజశేఖర్, డి.క్షేమమూర్తి, కె.నాగరాజు, అరుణ్, కాశీ, డిఎన్‌వి.సత్యనారాయణ, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పితానికి వినతిపత్రం అందజేస్తున్న నేతలు

ఇంటింటికీ తాగునీరందిస్తాం

ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - పోడూరు

రాబోయే టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వంలో పాలకొల్లు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తామని పాలకొల్లు ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన శుక్రవారం 'మన పాలకొల్లు-మన రామానాయుడు' ఇంటింటి పాదయాత్రలో భాగంగా మండలంలోని పెనుమదం గ్రామంలో చిట్టిగుంటలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టిడిపి, జనసేన కూటమి అధికారంలోకొస్తే చేపట్టబోయే పథకాలను వివరించి మరోసారి తనను ఎంఎల్‌ఎగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు తాగునీటి సమస్య ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై రామానాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలోని గ్రామాలన్నింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రూ.69 కోట్లు నిధులు మంజూరయ్యాయని, ప్రభుత్వం మారడంతో ఆ పనులు కార్యాచరణకు నోచుకోలేదని అన్నారు. తమ ప్రభుత్వం రాగానే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, పెన్మెత్స రామభద్రరాజు, తానేటి బాబూరావు, దేవరపు దొరబాబు, కడలి ఆంజనేయులు, పితాని వెంకటేష్, మానేపల్లి శ్రీధర్, పాలా నాగలక్ష్మి పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ నిమ్మల

పాలకొల్లు :రాష్ట్రంలో మరో 2 నెలల్లో అధికారంలోకి రాబోయే టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వంలో బిసిలకు 50 ఏళ్లకే పెన్షన్ పథకం అమలు జరుగుతుందని ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళగిరిలో జరిగిన బిసి జయహో సభలో బిసి డిక్లరేషన్ ప్రకటించిన సందర్భంగా పాలకొల్లులో శుక్రవారం ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు, మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్, జనసేన జిల్లా కార్యదర్శి బోనం చిన్నబాబు ఆధ్వర్యంలో టిడిపి, జనసేన బిసి శ్రేణులు కలిసి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. జ్యోతిరావు పూలే, అంబేద్కర్, ఎన్‌టి రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ బిసిల డిక్లరేషన్ ద్వారా బీసీ రక్షణ చట్టంతోపాటు పెన్షన్ నెలకి రూ 4 వేలు చొప్పున సంవత్సరానికి రూ 48 వేలు అమలు జరుగుతుందన్నారు. బిసిలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ తొలిగా తీసుకొచ్చింది టిడిపి అన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన బిసి నాయకులు జివి, పెచ్చెట్టి బాబు, కర్నేన గౌరునాయుడు, ధనాని సూర్యప్రకాష్, శిడగం సూరి, కడలి గోపి పాల్గొన్నారు.

గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎంఎల్‌ఎ వాసుబాబు

ప్రజాశక్తి - గణపవరం

గ్రామాలను అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం నిర్విరామ కృషి చేస్తుందని, దీనికి సిఎం జగన్మోహన్‌రెడ్డి కంకణబద్ధులై పని చేస్తున్నారని ఉంగుటూరు ఎంఎల్‌ఎ పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. శుక్రవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ గ్రామాల్లో సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. రైతు భరోసా కేంద్రాలు, తాగునీరు, సీసీ రోడ్డు, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఎస్.కొండేపాడులో రూ.84 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న లక్ష్మణేశ్వరస్వామి ఆలయానికి శంకుస్థాపన చేశారు. అప్పన్నపేటలో రూ.54 లక్షలు జలజీవన మిషన్ నిధులతో నిర్మించిన పంప్‌హౌస్, పైపులైన్లు ప్రారంభించారు. గణపవరం హైస్కూల్ వద్ద రూ.25 లక్షలతో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన చేశారు. రూ.పది లక్షలతో తాగునీటి చెరువు చుట్టూ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. స్థానిక కొలంబిపేటలో రూ.5 లక్షలతో నిర్మించిన సీసీ రహదారులను, సచివాలయం-3 వద్ద రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమాల్లో గణపవరం సర్పంచి మోర అలంకారం, జెడ్‌పిటిసి దేవర సోమలక్ష్మి, ఎంపిపి దండు వెంకటరామరాజు, వైసిపి మండల కన్వీనర్ దండు రాము, అప్పన్నపేట సర్పంచి సుధాకర్‌రావు, ఎస్.కొండేపాడు సర్పంచి సీతాళం వీరలక్ష్మి, ఎంపిటిసి బత్తి సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



గణపవరంలో ఆర్‌బికె-3ను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ వాసుబాబు

మహిళలు సాధికారత సాధించాలి

ప్రజాశక్తి - తణుకురూరల్

మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజిక స్వావలంబన కలిగి ఉంటేనే ఆ దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఎస్‌కెఎస్‌డి మహిళా డిగ్రీ, పిజి (అటానమస్) కళాశాల ప్రిన్సిపల్ కరుటూరి రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక కళాశాల ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ జనాభాలో 50 శాతం ఉన్న మహిళలు ఆ స్థాయిలో అవకాశాలు, అధికారాలను అందుకోవడంలో వెనుకంజలో ఉన్నారన్నారు. ఇంకా అనేక రంగాల్లో మహిళలు సాధికారతను సాధించాలని తెలిపారు. అనంతరం ఎలక్యూషన్, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ జి.రమ్య, సిహెచ్.రమేష్‌బాబు, వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ రామకృష్ణ

మహిళా సాధికారతే టిడిపి - జనసేన కూటమి లక్ష్యం

ప్రజాశక్తి - కాళ్ల

మహిళా సాధికారత దిశగా టిడిపి - జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే కలలకు రెక్కలు కార్యక్రమం చేపట్టనున్నట్లు ఉండి ఎంఎల్‌ఎ మంతెన రామరాజు, జనసేన ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు తెలిపారు. ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కలలకు రెక్కలు పేరుతో సరికొత్త పథకాన్ని మహిళకోసం తీసుకు రావడం మంచి విషయమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంటర్ పూర్తయిన నిరుద్యోగ మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేసి వారి కాళ్లపై వారు నిలబడే విధంగా ఉపాధి కల్పించే విధంగా సహకారం అందిస్తారన్నారు. ఆ పథకానికి సంబంధించిన వివరాలు వివరించారు. తెలుగింటి ఆడబిడ్డ కూడా నిధుల కొరత కారణంగా తమ కలలతో రాజీ పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ పథకం కింద అర్హత ఉన్న మహిళలందరూ దేశంలో ఎక్కడైనా తమకు నచ్చిన ప్రొఫెషనల్ కోర్సులను అభ్యసించవచ్చన్నారు. మహిళలు వెబ్‌సైట్ Kalalakurekkalu.comలో రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు. జిస్టర్ చేసుకున్న వారు సర్టిఫికేట్ పొందవచ్చని తెలిపారు. అనంతరం రిజిస్టర్ చేసుకున్న మహిళలు తమ సమీపంలోని నోటిఫైడ్ బ్యాంక్ కు వెళ్లి తరువాత ప్రక్రియని పూర్తి చేసుకోవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ లింకు పొందడానికి 92 612 92612కు మిస్స్‌డ్ కాల్ ఇవ్వాలన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉండి, ఆకివీడు, కాళ్ల, పాలకోడేరు మండలాల టిడిపి - జనసేన మహిళ అధ్యక్షురాలు పాపోలు లీలా కుమారి, తుమ్మ గుంట గౌతమి, వీరవల్లి వెంకటలక్ష్మి, భ్రమరాంబ, డి.సునీత, కె.అరుణ్ కుమారి, బి.సరళకుమారి, వత్సవాయి సుజాత, బొర్రా సుజాత, బొల్లా వీరశ్వేత, నేతల బేబీ, క్రొవ్విడి కనకదుర్గ, ఆరేటి ఛాయాదేవి, తిరుమలశెట్టి లీలావతి, వనిమా సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంతెన రామరాజు

కన్నుల పండుగగా రథోత్సవం

కిటకిటలాడిన ఆచంట రామేశ్వరస్వామి ఆలయం

ప్రజాశక్తి - ఆచంట

మహాశివరాత్రి సందర్భంగా ఆచంటలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రామేశ్వరస్వామి వారి ఆలయం శుక్రవారం యాత్రికులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే యాత్రికులు క్యూలైన్లలో బారులుదీరారు. ఆలయ ప్రాంగణంలో యాత్రికులకు ఎటువంటి ఇబ్బందీ తలెత్తకుండా ఆలయ అధికారులు, పోలీస్, రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ, చిన్నారులకు పాలు పంపిణీ చేశారు. ఆచంట ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు దంపతులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తదితరులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ బి.విద్యాసాగర్, కార్యనిర్వహణాధికారి రామచంద్రకుమార్ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. శ్రీ స్వామివారి రథోత్సవం ఆచంట పురవీధుల గుండా కన్నుల పండుగగా సాగింది. రథోత్సవంలో యాత్రికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఆచంటలో రథోత్సవం

కాపు సంక్షేమ సేన కార్యవర్గం రద్దు

వ్యవస్థాపకులు చేగొండి హరిరామజోగయ్య

ప్రజాశక్తి - పాలకొల్లు

కాపు సంక్షేమ సేన కార్యవర్గాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు సేన వ్యవస్థాపకులు చేగొండి హరిరామజోగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తనకు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు ఎటువంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. 2021లో కాపు ఉద్యమం నుంచి ముద్రగడ పద్మనాభం తాత్కాలికంగా తప్పుకోవడంతో తాను కాపు సంక్షేమ సేన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సేన రాజకీయాలకు మద్దతివ్వడం పొరపాటైందని పేర్కొన్నారు. ఇటీవల తమపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సేన అన్ని శాఖలను రద్దు చేసినట్లు తెలిపారు. ఎన్నికలయ్యాక జూన్ నుంచి కొత్త కార్యవర్గం ఏర్పాటు చేసి కాపులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి సేన కృషి చేస్తుందని తెలిపారు..

10న మత్స్యపురిలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - వీరవాసరం

ఈ నెల 10న మత్స్యపురిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. కీ.శే పాలింకి మాణిక్యం, రాముడు జ్ఞాపకార్థం వారి మనవడు డాక్టర్ మాణిక్యప్రసన్నకుమార్ విజయశ్రీ హాస్పటల్ గుంటూరు వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో జనరల్ సర్జరీ (అడ్వాన్స్ లాప్రోస్కోపి, కడుపులో పూత, హెర్నియా, కణతులు, గడ్డలు, ఫైల్స్, ఫిస్టులా), జనరల్ మెడిసిన్ (బిపి, షుగర్, థైరాయిడ్), ఆర్థోపెడిక్ (కీళ్లవాపులు, మోకాళ్ల మార్పిడి, తొంటి మార్పిడి, విరిగిన ఎముకలు అతికించుట) తదితర వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తామని తెలిపారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న రాజ్యలక్ష్మి, సభ్యులు

'కలలకు రెక్కలు' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నరసాపురం

మహిళా సాధికారత దిశగా టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే కలలకు రెక్కలు కార్యక్రమం చేపట్టనున్నట్లు రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. కలలకు రెక్కలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంటర్ పూర్తయిన నిరుద్యోగ మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేసి వారి కాళ్లపై వారు నిలబడే విధంగా ఉపాధి కల్పించేలా సహకారం అందిస్తారన్నారు. కార్యక్రమంలో పాలకొల్లు నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు పాలా నాగలక్ష్మి, జిల్లా మహిళా కమిటీ కార్యదర్శి తాయారు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ వల్లూరి మాధురి, చల్లా పద్మావతి, బండి స్వర్ణలత, సుంకర రాజకుమారి పాల్గొన్నారు.

తణుకు : జనసేన, టిడిపి కలిసి అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయని తణుకు మాజీ ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం టిడిపి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలలకు రెక్కలు పేరుతో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన బాలికలు ఈ పథకానికి అర్హులన్నారు. కులం మతం ప్రసక్తే లేకుండా ఏ గ్రూపు చదివిన వారైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ఆచంట :టిడిపి, జనసేన ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా కలలకు రెక్కలు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆచంటలోని టిడిపి సీనియర్ నాయకుడు గొడవర్తి శ్రీరాములు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా దినోత్సవం సందర్భంగా ముందుగా మహిళలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ పథకంలో లబ్ధి పొందిన మహిళలకు ప్రభుత్వం పూర్తిగా వడ్డీ రాయితీస్తుందని ప్రకటించారు. టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చినట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాన్ని తక్షణం అమలు చేస్తామన్నారు. ఇందుకోసం" కలల కోరికలు డాట్ కామ్" అనే వెబ్సైట్ను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తెలుగు మహిళా అధ్యక్షురాలు మన్నే విజయ రాధిక, ఎంపిటిసి దాసిరెడ్డి పుణ్యవతి, పలువురు ఎంపిటిసిలు ప్రజాప్రతినిధులు ఆచంట, పెనుగొండ మండలాల టిడిపి అధ్యక్షులు కేతా మీరయ్య పాల్గొన్నారు.

హామీల అమలు ఘనత జగన్‌దే

ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్

ప్రజాశక్తి - వీరవాసరం

గత ఎన్నికల్లో ప్రజలకిచ్చిన ప్రతి హామీనీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బొబ్బనపల్లిలో సుమారు రూ.8 కోట్లతో చేసిన పలు అభివృద్ధి పనులను గురువారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ముందుగా రూ.రెండు కోట్ల 46 లక్షల నిధులతో తిల్లపూడి, బొబ్బనపల్లి గ్రామాలను అనుసంధానం చేస్తూ నిర్మించిన వంతెనను ఆయన ప్రారంభించారు. అనంతరం రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.పది లక్షలతో నిర్మించిన సీసీ డ్రెయిన్‌ను, రూ.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామాన్నీ, రోడ్డునూ అభివృద్ధి చేస్తున్నామన్నారు. మాజీ ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు హయాంలో భీమవరం నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. సంక్షేయాభివృద్ధికి నిరంతరం బాటలు వేసే ముఖ్యమంత్రికి, నియోజవర్గంలో తనకు ప్రజలు అండగా ఉండాలని ఆయన కోరారు.

మహంకాళికి పలువురు పరామర్శ

ప్రజాశక్తి - ఉండి

రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన ఉండి జెడ్‌పిటిసి రణస్థుల కనకదుర్గ భర్త, ఉండి నియోజకవర్గ బిసి సెల్ కన్వీనర్ మహంకాళిని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మహంకాళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాత్రి వేళల్లో వాహనాలతో ప్రయాణం చేసే సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలన్నారు. మహంకాళిని పరామర్శించిన వారిలో ఎంపిపి శ్రీహరి నారాయణరాజు, ఉప సర్పంచి గొట్టిముక్కల కళ్యాణ్ వర్మ, కమతం బెనర్జీ ఉన్నారు.

తాగునీరు వృథా

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని కాళీపట్నం సమగ్ర మంచినీటి పథకం నుండి శుద్ధి జలాలు పైప్‌లైన్ నుంచి లీకై వృథాగా పోతున్నాయి. ఆ పథకం నుంచి పైప్ లైన్ ద్వారా జగన్నాథం పంచాయతీ పరిధి దారితిప్ప గ్రామ ప్రజలకు తాగునీరు సరఫరా అవుతుంది. దారితిప్ప వెళ్లే వంతెన వద్ద ఏర్పాటు చేసిన పైప్‌లైన్ మరమ్మతులకు గురవ్వడంతో దీని నుంచి శుద్ధి జలాలు వృథాగా పంట కాలువలోకి పోతున్నాయి. గ్రామీణ నీటి సరఫరా అధికారులు పైప్‌లైన్‌కు మరమతులు చేసి వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నరసాపురంలో అన్నదానం

నరసాపురం : అన్నదానం పవిత్రమైనదని మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ కోటిపల్లి పద్మ సురేష్ అన్నారు. శుక్రవారం నర్సాపురం చిన కనకదుర్గమ్మ (చిట్టితల్లి) అమ్మవారి ఆలయం వద్ద కోటిపల్లి పద్మ తల్లి నంద్యాల ఊర్మిళ ప్రథమ వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కోటిపల్లి సత్యానందరావు, నంద్యాల దుర్గ ప్రసాద్, గాదం హరీష్ ఉన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యం : పివిఎల్

ప్రజాశక్తి - ఉండి

గ్రామాలాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు అన్నారు. శుక్రవారం ఉండి నాలుగో వార్డులో మండల పరిషత్తు, గ్రామపంచాయతీ నిధులు సుమారు 9 లక్షల రూపాయలతో ఏడు సీసీ రోడ్లకు పివిఎల్ నరసింహరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా భావించి పరిపాలన సాగిస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలోనూ సిసి రోడ్లు, డ్రెయినేజీలకు ప్రాధాన్యతనిస్తూ గ్రావమాభివృద్ధి దిశగా పనులను సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీహరి నారాయణరాజు, ఎంపిటిసి గిరిడా రమణ శ్రీనివాస్, ఉప సర్పంచి గొట్టుముక్కల కళ్యాణ్ వర్మ, కమతం బెనర్జీ, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడిద వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తూర్పుతాళ్లులో జనంలోకి జనసేన

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం మండలంలోని తూర్పుతాళ్లు గ్రామంలో జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు తెలియజేస్తూ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొమ్మిడి నాయకర్ ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, రావూరి చిరంజీవి, పోలిశెట్టి నళిని పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ఎంఇఒ - 2 పి.రామకృష్ణ

చిట్ చాట్

ప్రజాశక్తి - పెనుగొండ

పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామని ఎంఇఒ సుభాకర్, ఎంఇఒ- 2 పి.రామకృష్ణ తెలిపారు. మంగళవారం వారు ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు. పదో తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి

సాయంత్రం 6 గంటల వరకూ చదివిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణతా శాతం పెరగాలని వెనకబడిన విద్యార్థులకు ప్రత్యక్ష తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంచి ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు కృషి చేస్తున్నారని తెలిపారు. మండలంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామని తెలిపారు. మండలంలో 7 ఏడు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిద్ధాంతం హైస్కూళ్ల 1, 2లో 460 మంది, జెడ్‌పిహెచ్ఎస్ స్కూల్ పెనుగొండలో 160 మంది, జీసస్ స్కూల్లో 240 మంది, శ్రీచైతన్యలో 240 మంది, జూపిటర్ మాస్టర్ మైండ్‌లో 190 మంది, దేవ హైస్కూల్లో 190 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పదో తరగతి పరీక్షలు ఈ నెల 18వ తేదీ నుంచి జరగనున్నట్లు తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో సత్తా చాటాలి

ప్రజాశక్తి - పాలకొల్లు

మహిళలు అన్ని రంగాల్లో సత్తా చాటాలని మాజీ ఎంఎల్ఎ బంగారు ఉషారాణి కోరారు. స్థానిక శంభేశ్వర స్వామి ఆలయంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ తరపున భారీగా ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు మాటూరి నారాయణ మూర్తి, కలగా అచ్యుయ్య శాస్త్రి, రేపాక ప్రవీణ్ భాను, సంఘం అధ్యక్షులు మాటూరి రామ్ కుమార్ పాల్గొన్నారు. స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా ఫెమినా లయన్స్ క్లబ్ సహకారంతో కళాశాలలోని మహిళా సాధికారత విభాగం వారు సదస్సు నిర్వహించారు. మార్చి 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకూ విద్యార్థినుల ఆరోగ్యం, ఏకాగ్రత, పరిశుభ్రత, పౌష్టికాహారం, ఆర్థికంగా ఎదగడానికి కొన్ని కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారందరికీ కళాశాల ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరిని సత్కరించారు.

భీమవరం : మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న శివ

తాడేపల్లిగూడెం : స్థానిక శశి ఇంజినీరింగ్ కళాశాలలో మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో నైపుణ్యం సాధించి యువతకు ఐకాన్‌గా నిలిచిన మిస్ ఇండియా డాక్టర్ తేజస్విని మనోగ్న ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మేకా క్రాంతి సుధ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. డాక్టర్ తేజస్విని మనోగ్న మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఛైర్మన్ బూరుగుపల్లి వేణు గోపాలకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మొహమ్మద్ ఇస్మాయిల్, వివిధ విభాగాధిపతులు, మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు. వెంకటరామన్న గూడెంలోని ఉద్యాన కళాశాలలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బోధన బోధనేతర మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుధ్య మహిళా కార్మికుల సేవలు కీలకమైనవని లయన్స్ క్లబ్ స్పిరిట్ అధ్యక్షురాలు నూకల జయ భారతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తాడేపల్లిగూడెం పురపాలక సంఘం ప్రజారోగ్య విభాగంలో ఉత్తమ సేవలందిస్తున్న ఆరుగురు పారిశుధ్య మహిళా కార్మికులను సత్కరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన లయన్స్ క్లబ్ స్పిరిట్ అధ్యక్షురాలు నూకల జయభారతి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ పి.గోపాలం మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బత్తుల ప్రసాద్, ఎన్.నాగ మల్లేశ్వరరావు, ఎ.రంజిత్, కె.మణికంఠ పాల్గొన్నారు.

గణపవరం : లింగ వివక్ష లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని గణపవరం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కాలేజీలో విద్యార్థుల తల్లులకు జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సభకు నిర్మలా కుమారి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిపల్ వై.మధురాజు, లెక్చలర్లు టి.అక్కిరాజు, సిహెచ్ చైతన్య పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని పిహెచ్‌సి కమ్యూనిటీ హెల్త్ అధికారి జాలాది విల్సన్ బాబు అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా పిహెచ్‌సిలో డాక్టర్ కిరణ్మయికి, మహిళా ఉద్యోగులకు జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు వంటగదికే పరిమితం కాకుండా డాక్టర్లుగా లాయర్లుగా దేశాధినేతలుగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు గేదెల శ్రీనివాసు, ఎ.రెడ్డికృష్ణ, ఎం.యాహను పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్: వెలవెల గ్రామ పంచాయతీ పరిధిలో ఉమెన్స్ డే సందర్భంగా గ్రామ సర్పంచి కందుల వెంకటేశ్వరరావు గ్రామ పంచాయతీలోని మహిళా వార్డు మెంబర్లను, వాలంటీర్లను, సచివాలయ ఉద్యోగులను, అంగన్వాడీ సిబ్బందిని, ఆశా వర్కర్లను సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మొల్లేటి సేవా కిషోర్, విఆర్ఒ నాగరాజు, ఎఎన్ఎం లలిత కుమారి పాల్గొన్నారు.

నరసాపురం : ప్రపంచ దేశాల్లో స్త్రీకి సమానమైన హక్కులు ఉన్న దేశాలు చాలా అభివృద్ధి చెందాయని నెహ్రూ యువజన కేంద్రం ఏరియా సూపర్‌వైజర్ కె.కుసుమ అన్నారు. వైన్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కె.కుసుమ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు ప్రిన్సిపల్ సిహెచ్.కనకారావు మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒ ఎస్.యాకోబు, వాలంటీర్ పాల్గొన్నారు.

వీరవాసరం : రాజకీయ రంగంలో మహిళలు బలమైన శక్తిగా అవతరించారని భీమవరం ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వీరవాసరం పంచాయతీ కార్యాలయం వద్ద పలువురు మహిళా సర్పంచులను, ఎంపిటిసిని, మహిళా ప్రజా ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఉండి : స్త్రీలను గౌరవించడం అందరి బాధ్యతని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైసిపి ఉండి సీనియర్ నాయకులు గుండాబత్తుల సుబ్బారావు నివాసంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథులుగా వీరు పాల్గొని మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిపి ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, వైస్ ఎంపిపి గుత్తుల కనకమహాలక్ష్మి కృష్ణ, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు పాల్గొన్నారు.

పాలకోడేరు : గొరగనమూడి గ్రామంలోని హెల్త్ సెంటర్లో వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు లేనిదే సమాజం లేదంటూ స్త్రీ అన్ని రంగాల్లో ముందున్నామంటూ అందుకు తాము ఎంతగానో గర్వపడుతున్నామని మహిళలు అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది వేదకుమారి, సుజాత, శాంతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తణుకు : మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సికిలే పుష్ప కుమారి మాట్లాడుతూ శ్రమకు తగిన వేతనం నిర్ణీత పనిగంటలు శ్రామిక మహిళలు సాధించుకున్న మహోత్తర ఘట్టం అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

భీమవరం : మహిళలకు ఉపాధి కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపడమే శివ స్వచ్ఛంద సేవా సంస్థ ధ్యేయమని ఉండి మాజీ ఎంఎల్ఎ, శివ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత వేటుకూరి వెంకట శివరామరాజు (కలవపూడి శివ) అన్నారు. భీమవరంలోని ఆయన కార్యాలయం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం ఉండి నియోజకవర్గంలోని పలు పేద మహిళలకు కుట్టు మిషన్లు అందించే కార్యక్రమాన్ని శివరామరాజు నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ తనకు మహిళలంటే అత్యంత గౌరవమన్నారు. వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా కుట్టు మిషన్లు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కలవపూడి సర్పంచి గేదల జాన్, ఉండి ఎఎంసి మాజీ ఛైర్మన్ సాగిరాజు సాంబశివరాజు, మంతెన రవిరాజు, ఆనందపురం మాజీ సర్పంచి బర్రె సీతారామస్వామి పాల్గొన్నారు.

సేవతోనే సంతృప్తి

ప్రజాసంఘాల ఆధ్వర్యాన కొనసాగిన చలివేంద్రం

ప్రజాశక్తి - ఆచంట

పేదలకు సేవ చేయడం ద్వారా మానసిక సంతృప్తి కలుగుతుందని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కేతా వెంకటేశ్వరరావు అన్నారు. ఆచంట కచేరీ సెంటర్లో మహాశివరాత్రి సందర్భంగా వచ్చే యాత్రికుల కోసం నెక్కంటి రామదాసు అన్నపూర్ణమ్మ స్మారకార్థం సిఐటియు, యుటిఎఫ్, డివైఎఫ్ఐ, రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్ర కేంద్రాన్ని శుక్రవారం రెండో రోజు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కేతా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా సమాజంలోని పేదల అవసరాలు తీర్చి వారికి బాసటగా నిలవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేసి పాదాచారుల దాహార్తిని తీరుస్తున్న ప్రజా సంఘాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్, మండల కమిటీ సభ్యులు సిర్రా నరసింహమూర్తి, పరువు మోహన్‌రావు, గుత్తుల రంగారావు, వద్దిపర్తి అంజిబాబు, మచ్చ సుబ్బారావు, కుసుమే జయరాజు, తలుపూరి బుల్లబ్బాయి, తోటపల్లి సత్యనారాయణ, రాంబాబు, రామారావు, కేతా నాగాంజనేయులు, సుబ్బారావు, దేవాబత్తుల రాధాకృష్ణ, రాజు, బెనర్జీ, విఘ్నేశ్వరుడు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన చలివేంద్రం

గోదావరి చిల్డ్రన్ పార్క్ ప్రారంభం

ప్రజాశక్తి - పోడూరు

కవిటంలో నెట్ క్రేకర్ ఇండియా సంస్థ సహకారంతో పరకాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గోదావరి చిల్డ్రన్ పార్క్‌ను శుక్రవారం జెడ్‌పిటిసి గుంటూరి పెద్దిరాజు, గ్రామ సర్పంచి చుట్టుగుళ్ల పూర్ణిమ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జెడ్‌పిటిసి పెద్దిరాజు, సర్పంచి పూర్ణిమ మాట్లాడుతూ కవిటంలో పరకాల ట్రస్టు అందిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. స్వతంత్ర సమరయోధుల కుటుంబం అయిన పరకాల కుటుంబీకులు ట్రస్టు ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన సేవలందిస్తున్నారన్నారు. పార్కు ప్రారంభం అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక మహిళా భవన్‌లో గర్భిణులకు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించి సుమారుగా రూ.800 విలువైన పౌష్టికాహారం కిట్లను ఎంపిపి సబ్బితి సుమంగళి సాగర్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే 200 మంది పేద మహిళలకు ఉచితంగా చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ పరకాల సూర్యమోహన్, కార్యదర్శి రమేష్ బాబు, కోశాధికారి రాజేశ్వరరావు, రఘు, శేఖర్, ఎంపిటిసి కుక్కల సూరిబాబు, ఎఎంసి మాజీ వైస్ ఛైర్మన్ పడాల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

యాత్రికులతో శైవ క్షేత్రాలు కిటకిట

ప్రజాశక్తి - కాళ్ల

మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని కాళ్ల సోమేశ్వరస్వామి, కాళ్లకూరు పార్వతి సమేత భీమేశ్వరస్వామి, సీసలి రామాలింగేశ్వరస్వామి, కలవపూడి శివాలయాలు యాత్రికులతో కిటకిటలాడాయి. శుక్రవారం తెల్లవారుజాము నుంచి యాత్రికులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. కలవపూడిలో భీమేశ్వరస్వామిని ఎంఎల్ఎ మంతెన రామరాజు, జనసేన ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తుగ నాగరాజు, మాజీ ఎంఎల్ఎ శివరామరాజు దర్శించుకున్నారు. కాళ్లకూరులో భీమేశ్వరస్వామి ఆలయంలో కనుమూరి రామచంద్రరాజు, వేగేశ్న వెంకట సూర్య చంద్రరాజు, దాట్ల శ్రీనివాసరాజు, వేటుకూరి వీర వెంకట సత్యనారాయణ రాజు, పెన్మెత్స చంద్రశేఖర్‌రాజు, కొత్తపల్లి రమేష్ వర్మ, చేకూరి వినోద్ వర్మ, అడ్డాల గణపతిరాజు, పేరిచర్ల శ్రీనివాసరాజు, కొప్పర్తి వీర వెంకట సత్యనారాయణ ఆర్థిక సహకారంతో అఖండ అన్న సమారాధన నిర్వహించారు.

పాలకొల్లు : ప్రసాదం పంపిణీ చేస్తున్న సభ్యులు

నరసాపురం : శివరాత్రిని పురస్కరించుకుని శివాలయాలు కిటకిటలాడాయి. పట్టణంలోని అమరేశ్వర స్వామి, కపిల మల్లేశ్వరస్వామి, లక్ష్మణేశ్వరంలోని దుర్గా లక్ష్మనేశ్వర స్వామి ఆలయాలు రద్దీగా ఉన్నాయి. లక్ష్మణేశ్వరంలోని దుర్గా లక్ష్మణేశ్వర స్వామిని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు దర్శించుకున్నారు. రథోత్సవ కార్యక్రమాన్ని గుమ్మడికాయ ప్రసాదరాజు ప్రారంభించారు. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, నాయకులు కొవ్వలి రామ్మోహన్ నాయుడు స్వామిని దర్శించుకున్నారు. ఆలయాల వద్ద రూరల్ సిఐ కె.గోవింద్ రాజు, పట్టణ సిఐ కెవి.స్వామి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

పాలకొల్లు రూరల్ : శివదేవునిచిక్కాలలో శివాలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. తెల్లవారుజాము నుంచి యాత్రికులు స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు లంకలకోడేరు పిహెచ్ సిబ్బంది ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు సందర్శించి మాట్లాడాచు. వృద్ధులకు వడదెబ్బ తగలకుండా ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, ఎంఎల్‌హెచ్ పి.సుజిత, ఎఎన్ఎం సుశీల పాల్గొన్నారు.

పాలకొల్లు : పాలకొల్లులోని శ్రీ భద్రకాళీ వీరభద్ర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారిని ఊరేగించారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు, మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్‌తో పాటు పెద్ద సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొన్నారు. క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయం యాత్రికులతో కిటకిటలాడింది. ఆలయ అధికారులు పెద్ద ఎత్తున క్యూలైన్లు ఏర్పాటు చేశారు. యునైటెడ్ కాపు క్లబ్, వాసవి క్లబ్ వివిధ సేవా సంఘాలు ప్రసాదాలు, మజ్జిగ, బాదం పాలు అందజేశారు. ఆలయ ఛైర్మన్ కోరాడ శ్రీనివాస్, ఇఒ యాళ్ల సూర్యనారాయణ, ట్రస్టీలు యాత్రికుల ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్, టిటిడి సభ్యులు మేకా శేషుబాబు, వైసిపి ఇన్‌ఛార్జి గుడాల గోపి ఆలయాన్ని సందర్శించారు.

మొగల్తూరు : మండల కేంద్రంలోని పార్వతీ సమేత విశ్వేశ్వరస్వామి, భ్రమరాంబ సమేత వనమాలికార్జున స్వయంభు లింగేశ్వర స్వామి, మోడీలో భువనేశ్వరీ సమేత ముక్తేశ్వర స్వామి, పేరుపాలెంలో పార్వతీ సమేత చంద్రమౌళీశ్వర స్వామి, కాళీపట్నం పడమరలో కాళికాంబ సమేత కాలికేశ్వర స్వామి ఆలయాలు యాత్రికులతో కిటకిటలాడాయి. మొగల్తూరులోని వన మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో వడయారు సంఘం ఆధ్వర్యంలో పులిహార, శ్రీ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో బూందీ ప్రసాదాలను యాత్రికులకు అందించారు.

పాలకోడేరు : మండలంలోని మోగల్లు గరగపర్రు, గొల్లలకోడేరు, పాలకోడేరు, శృంగవృక్షం, పెన్నాడ తదితర గ్రామాల్లోని శివాలయాలు కిటకిటలాడాయి. సందర్భంగా ఆలయాలను విద్యుత్ రేట్లతో అలంకరించారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

ఉండి : మండలంలోని ఉండి, ఎన్ఆర్‌పి అగ్రహారం, కోలమూరు, పాందువ్వ, కలిసిపూడి తదితర గ్రామాల్లో శివాలయాలన్నీ శివనామస్మరణతో మారుమోగాయి. ఉండి శివాలయంలో ఎంఎల్ఎ మంతెన రామరాజు, డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు, మాజీ ఎంఎల్ఎ వేటుకూరి వెంకట శివరామరాజు, జనసేన ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెంటపాడులో అంగన్‌వాడీ అభినందన సభ

ప్రజాశక్తి - పెంటపాడు

సిఐటియు పెంటపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అభినందన సభ శుక్రవారం జరిగింది. ఈ సభ వి.కనకమహాలక్ష్మి ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు ఝాన్సీ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, సిపిఎం మండల కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి, అంగన్వాడీ నాయకులు జె.శ్యామల కుమారి మాట్లాడారు. 42 రోజుల సమ్మె ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి 11 డిమాండ్లు చర్చించి పది డిమాండ్లు పరిష్కారానికి అంగీకరించిందన్నారు. ఈ కార్యక్రమంలో పెనగంటి దుర్గ, అంగన్వాడీ సభ్యులు ఆర్.అనురాధ, జి.జయలక్ష్మి, మంగ తాయారు పాల్గొన్నారు.

లోఓల్టేజీ సమస్య తలెత్తకుండా చర్యలు

ప్రజాశక్తి - తణుకు

రానున్న వేసవి కాలంలో లోవోల్టేజీ సమస్య లేకుండా తణుకు సబ్ డివిజన్ పరిధిలో చర్యలు తీసుకుంటున్నట్లు తణుకు ఎలక్ట్రికల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సిహెచ్.రామకృష్ణ తెలిపారు. శుక్రవారం తణుకు నియోజకవర్గంలోని మండపాక కాకలేరు గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్య ఉన్నందున సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా కొత్తగా 63 కెవి ఎ విద్యుత్ పరికాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రామాల్లో విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేయనున్నట్లు తెలిపారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

భీమవరం :ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ అర్హత పరీక్షకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ అర్హత పరీక్ష కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (సిఇఇ) ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఫిబ్రవరి 13వ తేదీ నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. మార్చి 22వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు రిజిస్ట్రేషన్‌ను అధికారిక వెబ్‌సైట్ www. joinindianarmy. nic.inలో నమోదు చేసుకోవాలని తెలిపారు. కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (సిఇఇ) ఆన్‌లైన్ పరీక్షను నిర్దేశిత పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. సిఇఇ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి రిక్రూట్‌మెంట్ ర్యాలీ, ఫిజికల్ టెస్ట్‌లు, అడాప్టబిలిటీ, మెడికల్స్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్ పేజీని పరిశీలించాలని తెలిపారు.

రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

ఉండి:మహిళా దినోత్సవం సందర్భంగా ఎన్ఆర్‌పి అగ్రహారం గ్రామంలోని ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు శుక్రవారం రిజిస్ట్రేషన్ పత్రాలను గ్రామ సర్పంచి సూరవరపు కనకదుర్గ వెంకటాచార్యులు అధ్యక్షతన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి కనకదుర్గ వెంకటాచార్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు తమ గ్రామంలోని లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను అందించడమే కాకుండా ఆ పట్టాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించి ఆ భూమిపై సర్వహక్కులు లబ్ధిదారులకు అందేలా పత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎంపిటిసి సువర్ణ లక్ష్మి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జెవిటి నాయుడు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తణుకులో కవాతు

తణుకు:ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో పట్టణంలో సాయుధ బలగాలు శుక్రవారం కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు పట్టణ సిఐ నాగరాజు ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా, ప్రశాంతంగా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు. ఓటు వినియోగించుకునేందుకే ప్రజల్లో భద్రత భావాన్ని నింపేందుకే ఈ కవాతు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ బివి.రమణ, పట్టణ ఎస్ఐలు పాల్గొన్నారు

ప్రకటన
ఇందుమూలముగా నాక్కయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, కల్లూరు బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది.ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని మిద్దె ప్రియాంక W/o: మిద్దె జోసెఫ్, వయస్సు : 38సం||లు, నివాసం : గనిజర్ల గ్రామం, చింతలపూడి మండలం, ఏలూరు జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి [illegible]
పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

ప్రకటన
[illegible]
పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278